క్లుప్తంగా

అనారోగ్యంతో వీఆర్‌ఏ మృతి



భిక్కనూరు: మండల కేంద్రానికి చెందిన వీఆర్‌ఏ ద్యాగల స్వామి (42) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. మృతుడికి భార్య జ్యోతి, కూతురు ప్రవలిక, కుమారుడు పార్థు ఉన్నారు. తహసీల్దార్ ప్రేమ్‌కుమార్, సిబ్బంది, మండలంలోని వీఆర్‌ఏలు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మండల సమాఖ్యలో ఆడిట్ నిర్వహణ

బాన్సువాడ రూరల్: మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం 32 గ్రామ సంఘాలకు సంబంధించిన లావాదేవీలపై అంతర్గత ఆడిట్ చేపట్టారు. మూడు నెలలకోసారి ఆడిట్ నిర్వహించనున్నట్లు డీపీఎం సుధాకర్, ఏపీఎం పద్మ తెలిపారు.

వంద శాతం పన్నులు వసూలు చేయాలి

నాగిరెడ్డిపేట: అన్ని పంచాయతీల్లో ఈ నెల 15లోగా ఇంటి పన్ను వసూలు చేయాలని ఎంపీడీవో రఘు సిబ్బందిని ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభించాలని సూచించారు. సమావేశంలో ఎంపీవో శ్రీనివాస్, ఈసీ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సాగులో ఆధునిక పద్ధతులు



నాగిరెడ్డిపేట: పంటల సాగులో రైతులు ఆధుని పద్ధతులను అవలంభించాలని జిల్లా వ్యవసాయాధికారి (డీఏవో) భాగ్యలక్ష్మి సూచించారు. మండలంలోని వెంకంపల్లిలో చేపట్టిన డ్రోన్‌తో మందు స్ప్రే చేసే విధానాన్ని ఆమె పరిశీలించారు. ఆధునిక పద్ధతులు పాటిస్తే కూలీల కొరత అధిగమించ వచ్చన్నారు. కార్యక్రమంలో తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, సీఈవో జైపాల్‌రెడ్డి, ఏవో విజయ్‌శేఖర్, ఏఈవో విష్ణు తదితరులు పాల్గొన్నారు.

దారి కోసం సర్వే చేయాలని వినతి

మద్నూర్: మండల కేంద్రం నుంచి వ్యవసాయ పొలాలకు వెళ్లే దారి విషయమై రెవెన్యూ అధికారులు సర్వే చేసి కొలతలు ఇవ్వాలని కోరినా పట్టించుకోవడం లేదని భారతీయ కిసాన్ సంఘం మండల అధ్యక్షుడు గోపాల్ ఆరోపించారు. మండల కేంద్రంలో శుక్రవారం కిసాన్ సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన వ్యక్తం చేశారు. స్వచ్ఛందంగా రోడ్డు వేసుకునేందుకు రైతులు రూ. 5 లక్షలు సేకరించినా అధికారులు దండిదారి మ్యాప్ ప్రకారంగా సర్వే చేయకపోవడంతో ఇబ్బందులు ఇబ్బందులు ఎదురౌతున్నాయని పేర్కొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిఘా తప్పనిసరి

బాన్సువాడ టౌన్: వ్యవసాయ పొలాల వద్దనున్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద రైతులు నిఘా ఉంచాలని ట్రాన్స్‌కో డీఈ కామేశ్వర్ రావు సూచించారు. శుక్రవారం బాన్సువాడ డివిజన్ కార్యలయంలో ట్రాన్స్‌కో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. కొన్ని రోజులుగా గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులో ఉన్న కాపర్ వైర్లు ఎత్తుకెళ్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ల పరిసర ప్రాంతాల్లో రాత్రి వేళలో గస్తీ నిర్వహించాలని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా ట్రాన్స్‌కో సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

మత్స్యకారులకు వృత్తి నైపుణ్య పరీక్షలు



లింగంపేట: మండలంలోని పోల్కంపేట చౌదరీ చెరువులో శుక్రవారం 71 మంది మత్స్యకారులకు వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి వరదారెడ్డి తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారికి మత్స్య సహకార సంఘంలో సభ్యత్వం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాస్, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు సాయికుమార్, రమేశ్, రాజు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

దోమకొండ: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శుక్రవారం వాటరింగ్ డే కార్యక్రమం సందర్భంగా జెడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ఎంపీపీ శారద, ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎంపివో తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నాగరాజ్ రెడ్డి మొక్కలకు నీళ్లు పోశారు. మొక్కలను సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని వారు సూచించారు.

ప్రమాదకరంగా కల్వర్టులు

- ప్రధాన రహదారులపై తరచూ ప్రమాదాలు
- ఆందోళనలో వాహనదారులు

ఎల్లారెడ్డి రూరల్: రహదారులపై ఉన్న కల్వర్టులు కూలిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో ఎల్లారెడ్డి–బాన్సువాడ ప్రధాన రహదారిపై తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల వాహనాలు ఢీకొని, మరికొన్ని చోట్ల బీటలు వారి అత్యంత ప్రమాదకరంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. తిమ్మారెడ్డి గేట్ వద్ద ఉన్న కల్వర్టును ఇటీవల వాహనం ఢీకొనడంతో అది పూర్తిగా కూలి పోయింది. కొత్త హనుమాన్ ఆలయం పరిసరాలలో కల్వర్టుకు బీటలు వారి కూలిపోయే పరిస్థితిల్లో ఉంది. ఎల్లారెడ్డి శివారులోని దర్గా వద్ద పాత కల్వర్టులను తొలగించి కొత్త కల్వర్టు నిర్మించారు. అయితే పాత కల్వర్టులకు సంబందించిన రాళ్లు పూర్తిగా తొలగించకుండా రోడ్డుపైనే వదిలేయడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.



ఎల్లారెడ్డి–బాన్సువాడ రహదారిపై కూలి పోయిన కల్వర్టు

ప్రతిపాదనలు పంపాం

ఎల్లారెడ్డి–బాన్సువాడ ప్రధాన రహదారిపై దెబ్బతిన్న కల్వర్టుల స్థానంలో కొత్తగా నిర్మాణనానికి సంబంధించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. కొన్ని చోట్ల కల్వర్టులు పూర్తిగా కూలి పోయాయి. సర్వే కూడా పూర్తి చేశాం. –శ్రీనివాస్, డీఈ, నేషనల్ హైవే

బలవన్మరణాలకు పాల్పడొద్దు

బాన్సువాడ రూరల్: ఎలాంటి కఠిన పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోవాలే తప్ప బలన్మరణాలకు పాల్పడవద్దని బాన్సువాడ ఎఫ్‌ఆర్‌ఓ సంతోషి విద్యార్థినులకు సూచించారు. ప్రపంచ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కొయ్యగుట్టలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. కష్టపడి చదివి కలలను సాకారం చేసుకొని తల్లిదండ్రులు, గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుక రావాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు శ్రీలత మాట్లాడుతూ ఎవరినీ గుడ్డిగా నమ్మవద్దన్నారు. సమాజంలో ఎన్నో దురాగతాలు జరుగుతున్నాయని వాటి నుంచి విద్యార్థినులు, మహిళలు వాటి పాఠాలు నేర్చుకోవాలన్నారు.



మాట్లాడుతున్న ఎఫ్‌ఆర్‌వో సంతోషి

అనంతరం క్రీడాపోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శోభారాణి, ఎన్‌వైకే ప్రతినిధి సునీల్‌రాథోడ్, వైస్ ప్రిన్సిపల్ అనిత, అధ్యాపకులు సునీత, గంగలక్ష్మి, శివపార్వతి, అస్మాబేగం, సంధ్య,అస్మజబీన్ పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ ఆదాయం పెంచేందుకు కృషి

కామారెడ్డి టౌన్: వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆదాయం పెంచేందుకు కృషి చేస్తామని కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పిప్పిరి వెంకట్ పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఎంసీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన చికిత్సలు అందించినట్లు తెలిపారు. గిట్టుబాటు ధర కోసం రైతులు పండించిన పంటను మార్కెట్ యార్డుకు తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కుంభాల రవి యాదవ్, డైరెక్టర్లు షేక్‌అజీజ్, వెల్మ మల్లారెడ్డి, బండారి నర్సారెడ్డి, కాసర్ల



మాట్లాడుతున్న పిప్పిరి వెంకటి

రవీందర్, కొలిమి భీమ్ రెడ్డి, కట్లకుంట రాజయ్య, బొంబోతుల రాజా గౌడ్, అబ్బగోని బాలకిషన్ గౌడ్, మాలవత్ రవీందర్, చెడే రాజ్యలక్ష్మి, కొక్కొండ రవీందర్, గబ్బుల లక్ష్మీపతి పాల్గొన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

బాన్సువాడ టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ. 40 లక్షలతో చేపట్టనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శుక్రవారం మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అంజిరెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు శివదయల్, బా



పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

బా, శ్రీనివాస్, హెచ్‌ఎం రాజప్ప, ఉపాధ్యాయులు సాయిలు, మోతిలాల్, ఇలియాస్ ఉన్నారు.

బీడీ కార్మికుల కరువు భత్యం పెంపు

లింగంపేట: బీడీ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులు, ప్యాకర్లు, బట్టి చాటన్ కార్మికులకు కరువు భత్యం పెరిగినట్లు తెలంగాణ బీడీ కార్మిక సంఘటన కార్యదర్శి పెద్ది శివ్వయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక బీఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరిగిన కరువు భత్యం వచ్చే నెల నుంచి చెల్లించాలని కోరారు. యాజమాన్యం ప్రతి వెయ్యి బీడీలకు రూ.232 కార్మికులకు చెల్లించాలన్నారు.

చదువుతో పాటు నైపుణ్యం అవసరం



కామారెడ్డి టౌన్: విద్యతో పాటు వివిధ రకాల నైపుణ్యాలను నేర్చుకోవాలని సాందీపని కళాశాలల డైరెక్టర్ హరిస్మరణ్‌రెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక సాందీపని కళాశాలలో తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్క్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), మహేంద్ర కంపనీల ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్క్ పోగ్రాంను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సాయిబాబా, శిక్షకుడు శ్రీహరి, కళాశాల డైరెక్టర్ బాలాజీరావు, అకాడమిక్ కో ఆర్డినేటర్ మనోజ్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



ఆస్పత్రిలో సూచనలు ఇస్తున్న అగ్నిమాపక సిబ్బంది

రాజంపేట: మండల కేంద్రంలోని మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో శుక్రవారం అగ్ని ప్రమాదాల నివారణపై అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ పెద్ద సిద్దరాము,అగ్నిమాపక అధికారి సయ్యద్ మహమూద్ అలీ, లీడింగ్ ఫైర్‌మెన్ రవిందర్ రెడ్డి, స్టాలిన్, బాస్కర్‌రెడ్డి, నరేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు నీరు ఇవ్వాలి



రుద్రారంలో కాలువను పరిశీలిస్తున్న ఎంపీపీ

ఎల్లారెడ్డిరూరల్: పోచారం ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా తగిన చర్యలను తీసుకోవాలని ఎంపీపీ మాధవి అధికారులకు సూచించారు. శుక్రవారం రుద్రారం గ్రామ శివారులో పోచారం కాలువను ఆమె పరిశీలించారు. చివరి ఆయకట్టు గ్రామాలైన రుద్రారం, బ్రాహ్మణపల్లి, సాతోలి గ్రామాలకు నీరు అందక పంటలు ఎండి పోయే అవకాశం ఉందన్నారు. కాలువకు నీరు విడుదల చేసి 14 రోజులలైనా చివరి ఆయకట్టుకు కొద్ది మోతాదులో మాత్రం నీరు చేరిందన్నారు.

చిరు ధాన్యాల సాగుతో అధిక లాభాలు



మాట్లాడుతున్న ఏడీఏ నూతన్ కుమార్

బిచ్కుంద: చిరుధాన్యాల సాగుతో అధిక లాభాలు గడించవచ్చని ఏడీఏ నూతన్ కుమార్ రైతులకు సూచించారు. మండలంలోని బండారెంజల్, సితరాంపల్లిలో శుక్రవారం చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. ఏడీఏ మాట్లాడుతూ రాగులు, జొన్నలు, కొర్రలు, అరికెలు, సామలు, ఊదలు సాగు చేయాలని సూచించారు. వీటికి మార్కెట్‌లో డిమాండ్ ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో పోచయ్య, సర్పంచ్ బాల్‌రాజ్, గంగారెడ్డి ఎంపీటీసీ సభ్యుడు సిద్రాం, రైతులు పాల్గొన్నారు.

పుస్తక ప్రియులకు అందనున్న సేవలు

6న నూతన గ్రంథాలయం ప్రారంభోత్సవం



బీబీపేట: మండల కేంద్రంలో మూడేళ్ల నుంచి చేపడుతున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. ఈ నెల 6న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించనున్నారు. దీంతో పుస్తక ప్రియులకు సేవలు అందనున్నాయి. పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులోకి రానుండటంతో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బచావో సదస్సుకు తరలిరండి

కామారెడ్డి టౌన్: తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో 10న హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ బచావో సదస్సుకు తరలిరావాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ కోరారు. శుక్రవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి ప్రజలను ఆగం చేస్తోందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో విఫలమయ్యారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో జే



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టీజేఎస్ నాయకులు

ఏసీ జిల్లా చైర్మన్ గోనెల జగన్నాథం, బహుజన ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ క్యాతం సిద్దిరాములు, టీజేఎస్ జిల్లా కన్వీనర్ లక్ష్మణ్ యాదవ్, జడల రజనీకాంత్, నీలం నాగరాజు, పూల్ సింగ్, సంపత్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

విత్తన క్షేత్రంలో చెట్ల వేలం



నాగిరెడ్డిపేట: మండలంలోని మాల్తుమ్మెద విత్తన క్షేత్రంలోని మామిడి, చింత చెట్ల కాయల కోసం శుక్రవారం డీఏవో భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. వేలంలో పాల్గొన్న వారు రూ.30 వేలకు మామిడి, రూ.5 వేలకు చింతచెట్లను దక్కించుకున్నారు. కార్యక్రమంలో విత్తనక్షేత్ర డీఏ వీరాస్వామి, ఏవో విజయ్‌శేఖర్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



కొండాపూర్‌లో చెక్కు అందజేస్తున్న ఎంపీపీ

రాజంపేట: మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి మహేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ పథకంకింద మంజూరైన రూ. 1.50 లక్షల చెక్కును ఎంపీపీ లింగాల స్వరూప అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొండహన్మండ్లు, సర్పంచ్ స్వాతి, మాజీ ఎంపీపీ నీరడి శంకర్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని అన్నాసాగర్‌కు చెందిన సంగవ్వ, లక్ష్మీ, శ్రీనివాస్‌రెడ్డిలకు మంజూరైన



పిట్లంలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కవిత

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం సర్పంచ్ నాగరాజు అందజేశారు.

పిట్లం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేదలకు వరంలాంటివి అని ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు చెక్కులను వారు పంపిణీ చేశారు.

గ్యాస్ ధరల పెంపుతో పేదలపై ఆర్థిక భారం



పిట్లంలో ఆందోళన చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

పిట్లం: కేంద్ర ప్రభుత్వం పెంచి గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గ్యాస్ ధరలు పెంచినందుకు నిరసనగా ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం, ప్రధాని దిష్టి బొమ్మలను దహనం చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వాసరి రమేష్, నాయకులు విజయ్, అన్నారం వెంకట్‌రాంరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ సాయిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ శఫ్దంరెడ్డి పాల్గొన్నారు.



దొంగ్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డి: సామాన్యులపై ఆర్థిక భారం పడకుండా పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని బీఎస్పీ నాయకుడు సాయిబాబా డిమాండ్ చేశారు.

మద్నూర్: సంపన్నులకు వేల కోట్ల రాయితీలు ఇస్తూ వంట గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని డీసీసీబీ డైరెక్టర్ శ్రీరాంపటేల్ అన్నారు. డోంగ్లీలో శుక్రవారం గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శశాంక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

రామాలయ కడప ప్రతిష్ఠాపన



బాన్సువాడ రూరల్: మండలంలోని పోచారం గ్రామంలో రామాలయ నిర్మాణ పనుల్లో భాగంగా శుక్రవారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సతీమణి పుష్పమ్మతో కలిసి ఆలయ కడప ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జి పోచారం సురేందర్‌రెడ్డి, సర్పంచ్ పరిగె రాధ, ఉప సర్పంచ్ బలరాం, నాయకులు విజయ్‌గౌడ్, నరేష్‌గౌడ్, లతీఫ్, సాయిలు పాల్గొన్నారు.

శ్రీరామాంజనేయ ఆలయంలో..

మాచారెడ్డి: మండలంలోని అక్కపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామాంజనేయ స్వామి ఆలయానికి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పగడల బాల్‌చంద్రం రాతి కడపతో పాటు ధర్వాజాలు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు రాతి కడపకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం మమత, ఎంపీటీసీ బట్టు లత, నాయకులు లక్ష్మారెడ్డి, బాబు, రమేషు, శ్రీకాంత్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, దేవాచారి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలలో సరస్వతి విగ్రహం..



పిట్లం: మండల కేంద్రంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో శుక్రవారం సరస్వతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు జోన్న విజయరెడ్డి, కవితరెడ్డి, కవిత పాటిల్, ఎంపీటీసీ సూజాత, ఎంఈవో దేవిసింగ్, హెచ్‌ఎం సరిత, పీర్‌టీయూ సంఘం మండల అధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి బన్సీలాల్ పాల్గొన్నారు.

పోచమ్మకు బోనాలు



బీబీపేట: మండల కేంద్రంలోని కుర్మ సంఘం అధ్వర్యంలో జరుగుతున్న బీరప్ప, కామరాతి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఊరేగింపుగా వెళ్లి పోచమ్మకు బోనాలు సమర్పించారు. అంతకుముందు బీరప్ప, కామరాతి ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పర్శరాములు, ప్రధాన కార్యదర్శి దేవరాజు, సదర్ సంఘం అధ్యక్షుడు పెద్దొల్ల మల్లయ్య, బీరయ్య, రాజు, మహేష్, మహంకాళి, కిష్టయ్య పాల్గొన్నారు.

సామూహిక పారాయణం

బాన్సువాడ రూరల్: మండలంలోని ఇబ్రాహింపేట్ హనుమాన్ ఆలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణరెడ్డి, దిగంబర్ పంతులు, అంబిల్‌పుర్ రాజు, శంకర్‌గౌడ్, మారుతి, ధనుంజయ్, కొండలరావు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలి



బాన్సువాడ రూరల్: మండలంలోని కొయ్యగుట్ట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయాన్ని ఎంపీపీ నీరజావెంకట్రాంరెడ్డి తనిఖీ చేసి స్టోర్‌రూంలో ఉన్న సరుకులను పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. అంతకుముందు సంగోజీపేట్‌లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఎంపీవో సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్ హకీం, ప్రిన్సిపల్ శోభారాణి పాల్గొన్నారు.

కంటి వెలుగుతో పేదలకు ప్రయోజనం



సదాశివనగర్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అనసూయ, జెడ్పీటీసీ కమిలి నర్సింలు కోరారు. స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ వంకాయల రవి, కో–ఆప్షన్ మెంబర్ మోహినొద్దిన్, ఎంపీటీసీ బీరయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, హెచ్‌ఎం ప్రేమ్ దాస్, వైద్యాధికారిణి ఆస్మా అఫ్షీన్ పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు

దోమకొండ: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా గొట్టిముక్కులలో రూ. 10 లక్షలతో సిమెంట్ రోడ్డు పనులను జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ దర్పల్లి స్వరూప, ఎంపీటీసీ ఆసాని జ్యోతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముదాం గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు: మండలంలోని బస్వాపూర్ గ్రామంలో సిమెంట్ రోడ్డు పనులను ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి ప్రారంభించారు. ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, మురికి కాలువల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యాదగిరి, సర్పంచ్ మల్లేష్ మంజుల, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంత్‌రెడ్డి, డైరెక్టర్ బుర్రిగోపాల్, శ్రీ సిద్ధరామేశ్వరాలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ అందే మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

నస్రుల్లాబాద్: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో శుక్రవారం గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. న్యూట్రిషన్ ఉండే వస్తువులు వాడటం వలన బిడ్డ ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో రవీందర్, ఏఎన్ఎం శిరీష తదితరులు పాల్గొన్నారు.